నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 18 జులై 2024 | పేజీలు 8

# 20న మంత్రి ఆనం సోమశిలకు రాక



**అనంత సాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల గ్రామానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విచ్చేయనున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమశిలలోని ప్రాజెక్టు వద్ద గల ఆఫ్రాన్ పునర్నిర్మాణ పనుల తీరును ఆయన పరిశీలించనున్నారు. ఈనెల 14న రాష్ట్ర మంత్రులు జలాశయాన్ని సందర్శించిన విషయం విదితమే. నిలిచి ఉన్న ఆఫ్రాన్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు, గుత్తేదారులకు సూచనలు చేశారు. అయితే గతంలో పనులు చేపట్టి అర్ధాంతరంగా నిలిపి వేసిన సదరు కాంట్రాక్టర్ విముఖత చూపుతున్న నేపథ్యంలో మరొకరికి పనుల బాధ్యతను అప్పగించినట్లు తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి ఆనం జలాశయాన్ని మళ్లీ సందర్శించనున్నారు.



2 లో

## నెల్లూరు రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన బీజేపీ నేతలు

నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌లో రూ. 102 కోట్లతో జరుగుతున్న ఆధునీకరణ పనులను బుధవారం రాష్ట్ర బీజేపీ నేతలు బైరి శ్రీనివాస్, కందికట్ల రాజేశ్వరి పరిశీలించారు.

### ఆత్మకూరు మార్కెట్ కమిటీకి

## గోడౌన్ల కొరత

**ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం**



4 లో

### పమిడిపాడు గిరిజనులకు..

# గూడు లభించేనా!



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు మండలం పమిడిపాడు వద్ద తాటాకు గుడిసెల నివాసాలకే పరిమితమైన గిరిజనులు (యానాదులు) రెంటికీచెడ్డరేవళ్లుగా మారామని తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. ఆ గిరిజనుల గుడిసెల వద్ద 'మేజర్‌న్యూస్' ప్రతినిధి పరిశీలించి అక్కడి మహిళలను పలకరిస్తే వారి గోడు అత్యంత దయనీయంగా ఉంది. అనాదిగా పమిడిపాడు గ్రామం వెలుపల ఆత్మకూరు - వింజమూరు మార్గంలో రోడ్డు అంచున ఎగుడుదిగుడు వంకల ప్రక్కన తాటాకు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తూ కూలీనాలీపనులతో జీవనం సాగిస్తుండేవారు. వారంతా తాటాకుగుడిసెల వాసాలకే పరిమితమా అని పదేపదే మేజర్‌న్యూస్ ప్రచురించి అధికారుల దృష్టికి తెచ్చిన విషయం పాఠకులకు విదితమే. అయితే వారు నివాసాలుండే ప్రాంతం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోనిదని, అక్కడ పేదలకు గృహ నిర్మాణాలకు లేఅవుట్ల ఏర్పాటు చేశారు. ఏడాది క్రితం ఆ గిరిజనులకు కూడా స్థలాలు ఇస్తామని, ఇళ్ళు నిర్మిస్తామని, అందరికీ ఒకేచోట స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఆగుడిసెలను తరలించాలని అధికారులు సూచించారు. తామంతా ఒక అంచున గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసాలుంటున్నామని, తమకు లేఅవుట్‌లో ఒక్కచోట కాకుండా అక్కడక్కడా స్థలాలు ఇచ్చారని, ఇళ్ళు తమనే నిర్మించుకోమంటూ మంజూరు చేశారని, తాము నిరుపేదలమైనందున ముందుగా వ్యయం చేసే పరిస్థితి లేక మౌనం దాల్చామని పేర్కొన్నారు. అయితే తాము ప్రస్తుతం గుడిసెలు వేసుకున్న పాంతం ప్రక్కన గతంలో వర్మికంపోస్ట్ యార్డ్ నిర్మించి నిరుపయోగంగా ఉండగా దాన్ని ప్రారంభించాలని, గుడిసెలను తొలగించాలంటూ ఎవరో అధికారులు వచ్చి హుకుం జారీ చేసి వెళ్లారని వివరించారు. ఇప్పట్లో తాము ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు నిర్మించుకోలేక, ప్రస్తుతం ఉన్న గుడిసెల్లో కూడా ఉండే పరిస్థితి లేక దిగాలు చెందుతున్నామని వారు తమ హృదయ విదారకమైన గోడును వెళ్లబుచ్చారు. అధికారులు వారి పరిస్థితిని గమనించి ప్రత్యామ్నాయ చర్యలు ఏమైనా చూపుతారేమో వేచి చూడాల్సి ఉంది.

మరిన్ని వార్తా విశేషాల కోసం
www.suryaa.com
వెబ్ సైట్‌ను చూడండి..

## అర్ధరాత్రి వరుస చోరీలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల మండల కేంద్రమైన వరికుంటపాడు గ్రామపంచాయతీలో నాగర్పమ్మ ఆలయంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి నాగర్పమ్మ ఆలయంలోని హుండీ నగదు, పలు ఇళ్లలో నగదు, ఒక బైకు, చోరీ చేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ మాలకొండయ్య స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పలు ఇళ్లలో నగదు, ఒక బైకు, ఆలయాల్లో చోరీకి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.




## పోక్సో కేసు నమోదు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :**

విడవలూరు పోలీసులు పోక్సో బుధవారం నమోదు చేశారు. ఎస్ఐ రాజా కథనం మేరకు మండలంలోని ముద్దుపెట్టి గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన పట్టపు రోహిత్ అనే యువకుడుపై కేసు నమోదు చేసామన్నారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

### రొట్టెల పండగకు..

# తొలిరోజు భక్తుల రద్దీ

- సుమారు లక్ష మందికి పైగా విచ్చేసిన భక్తులు
- 40 వేల మందికి పైగా భక్తులకు ఉచిత అన్నదానం
- పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర సేవలు
- పటిష్ట పోలీసు బందోబస్తు పక్కాగా ఏర్పాట్లు ...
- సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు
- ప్రశాంత వాతావరణంలో రొట్టెలు మార్చుకున్న భక్తులు

లోపల పేజీలో



నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రారంభమైన రొట్టెల పండుగకు తొలి రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు లక్ష మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు అధికారుల అంచనా. దేశం నలుమూలల నుంచి భక్తులకు విచ్చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకుల వినతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ సీపీఎం నాయకులు బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. అనంతరం సీపీఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, ముఖ్యంగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలాలలో నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇప్పించాలని టిడ్కో గృహాలన్నిటిని లబ్ధిదారులకు ఇప్పించి అక్కడ ఉన్న సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేయాలని కావేరికుంట దగ్గర నివాసముంటున్న కుటుంబాల ప్రమాద స్థితిలో ఉన్నాయని, అక్కడ కొత్తగా వారికి గృహాలు నిర్మించి గిరిజనులకు ఇవ్వాలని, అలాగే పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అండర్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని యంగయ్యగారిపాలెంకు తాగునీరు అందించాలని చుట్టుపక్కల ప్రాంతాలలో ఆక్రములకు గురైన ప్రభుత్వ భూములను భూములను గుంతలను పంట కాలువలు ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకుని తట్టు చర్యలు చేపట్టాలని మందాటి చెరువు చుట్టూ ఫంచింగ్ ఏర్పాటు చేసి ఆక్రమాలు గురి కాకుండా చూడాలని తెలిపారు. జగనన్న ఇళ్లపై ఉన్నతాధికారులచే విచారణ జరిపించి అక్కడ జరిగిన అవకతకు లపై బాధితులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులను పెంచాలని డైలీ కార్మికులను అవుట్ సోర్సింగ్‌లోకి చేర్చేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యలను తీసుకుపోవడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను పరిష్కారానికి దశల వారీగా కృషి చేస్తానని పరిష్కారంలో మీ సహాయం కూడా అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.కృష్ణయ్య, కే.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాత్రకు మద్దతుగా ముస్లింలు ధన్యవాదాలు తెలిపిన తిరువీధి

**కావలి, మేజర్‌న్యూస్:** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరిగి ప్రసాదు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే గెలుపు ముందుగానే తను మ్రొక్కు తీర్చుకోవాలని అనుకున్న సమయంలో కొన్ని అనివార్య కారణాలవల్ల ఆయాత్ర వాయిదా పడింది. అయితే గెలిచిన అనంతరం కావలి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నుండి పాదయాత్రగా బయలుదేరి కొండ బిట్రగుంట వరకు నాతో మార్గం మధ్యలో ముంగమూరు ఆదరణ కేంద్రంలో బిస్కెట్స్, భోజనాలు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమని, నాకు సహకరించిన ముస్లిం నాయకులైన ఆసిఫా, ఆన్సర్ వారు పార్టీతో సంబంధం లేకుండా హిందూ, ముస్లిం ఐక్యంగా కుల మతాలతో సంబంధం లేకుండా నాకు తోడుగా, అండగా ఉన్న వీరికి తిరివీధి ప్రసాదు ధన్యవాదాలు తెలిపారు.



# గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బిజ్జం పల్లి గ్రామంలో బుధవారం సమస్యలను పరిష్క రించాలని సీపీఎం ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు నినాదాలతో కూడిన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పందించి ఉదయగిరి బండగానిపల్లి ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు కోతకు గురై రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ రంగానికి ఉదయం 7, 8 గంటలకు మాత్రమే విద్యుత్ సరఫరా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కుర్రపల్లి గ్రామం వద్ద ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని పూర్తి స్థాయి అందుబాటులోకి తీసుకొచ్చి గ్రామాలకు శుద్ధి జలాలను సరఫరా చేయాలన్నారు. గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు నడిపి ప్రజల ప్రయాణ కష్టాలను తీర్చాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు షేక్ నాయర్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన బీజేపీ నేతలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్‌లో రూ.102 కోట్లతో జరుగుతున్న ఆధునీకరణ పనులను బుధవారం రాష్ట్ర బీజేపీ నేతలు బైరి శ్రీనివాస్, కందికట్ల రాజేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ప్రపంచంలోని అతిపెద్ద వ్యవస్థ అయిన 'భారతీయ రైల్వే వ్యవస్థ'ని వేల కోట్ల రూపాయలు వెచ్చించి ఆధునికరిస్తున్నారని తెలియజేశారు. అందులో భాగంగా నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో ప్రయాణికుల భద్రత, ఆధునిక సౌకర్యాలు కల్పనే లక్ష్యంగా సుమారు రూ.102 కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా



ప్రవీణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మురగ నరేష్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంటా విజయశ్రీ, మాలేపాటి లక్ష్మి, మండల అధ్యక్షులు వెంకటేష్, డాక్టర్ సెల్ కన్వీనర్ మహేంద్ర, నాయకులు చెంచయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగ పర్యవేక్షణలో అదనపు కమిషనర్ శర్మద



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగ నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులను అదనపు కమిషనర్ శర్మద సూచించారు. రొట్టెల పండుగ ప్రాంగణాన్ని ఆమె బుధవారం పర్యవేక్షించారు. ఈ సం దర్భంగా శర్మద మాట్లాడుతూ.. నేటి నుంచి ఐదు రోజుల పాటు పండుగ జరిగే దర్గా ప్రాంగణంలో మంచినీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్లు, రిసెప్షన్ సెంటర్, సీసీ కెమెరాలు, పార్కింగ్, మైక్ అనౌన్స్‌మెంట్, ఘాట్ ప్రాంతంలో షవర్లు, రొట్టెలు మార్చుకునే ఘాట్ ప్రాంగణంలో వసతులను పరిశీలించారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రమాణాలు పాటించకుంటే దుకాణాల మూసివేత తప్పదు

### ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలలో తప్పనిసరిగా ప్రమాణాలు పాటించాలని, అనారోగ్యకర విధానాలను పాటిస్తే దుకాణాలను మూసివేయిస్తామని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. పర్యవేక్షణలో భాగంగా బుధవారం వివిధ ఆహార స్టాల్స్‌ను ఆయన తనిఖీ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని నాలుగు హోటళ్లను డాక్టర్ మూసివేయించారు. రొట్టెల పండుగలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎంహెచ్ఓ వెంకటరమణ వెల్లడించారు.

## జనసేన సిద్ధూ కుమారుడి బారసాలలో ఎమ్మెల్యే కావ్య దంపతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ పేద ప్రజలకు అన్నదాతగా పిలువబడుతున్న, జనసేన పవన్ కళ్యాణ్ అభిమాని సిద్దు జనసేన ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రారంభించి పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కావలి పట్టణంలో ప్రజలకు సుపరిచితుడైన స్థానిక పుల్లారెడ్డి నగర్‌లో నివాసముంటున్న సిద్దు కుమారుడి బారసాల కార్యక్రమంలో బుధవారం కావలి శాసనసభ్యులు కావ్య దంపతులు హాజరయ్యారు. ప్రేమపూర్వకంగా ఆప్యాయతతో వారి కుమారుడ్ని ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కండ్లగుంట మధుబాబు, రాజకుమార్ చౌదరి, పొట్లూరు శ్రీనివాసులు, ఆవుల రామకృష్ణ పాల్గొన్నారు.

# రొట్టెల పండగకు తొలిరోజు భక్తుల రద్దీ



- సుమారు లక్ష మందికి పైగా విచ్చేసిన భక్తులు
- 40 వేల మందికి పైగా భక్తులకు ఉచిత అన్నదానం
- పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర సేవలు
- పటిష్ట పోలీసు బందోబస్తు
- పక్కాగా ఏర్పాట్లు.. సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు
- ప్రశాంత వాతావరణంలో రొట్టెలు మార్చుకున్న భక్తులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రారంభమైన రొట్టెల పండుగకు తొలి రోజు భక్తులు భారీగా తరలి వచ్చారు. సుమారు లక్ష మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశం నలు మూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం... కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

## పటిష్ట బందోబస్తు

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది సేవలు భేష్

దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

## వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న భక్తులు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్ ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మొదటిరోజు సుమారు 500 మంది పైగా భక్తులకు బిపి, రక్త పరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య తెలిపారు.

## అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ

స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

## భక్తులందరికీ అన్నదానం

రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 40 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని స్టాల్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు అందజేస్తున్నారు.

## ప్రత్యేకంగా మీడియా పాయింట్

రొట్టెల పండుగ కవరేజ్ నిమిత్తం దర్గాకు విచ్చేస్తున్న మీడియా వారికి ప్రత్యేకంగా జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా పాయింట్ ను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఈ కేంద్రం నుంచి తమ విధులు నిర్వహిస్తూ రొట్టెల పండుగ విశేషాలను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నారు.

















# క్రియాశీలక సభ్యత్వంతో జనసేనలో భాగస్వామ్యం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది భాగస్వామ్యం కావాలని ర్వేపల్లి నియోజకవర్గ ఆ పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి మాట్లాడారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా తమ కార్యకర్తల యోగ క్షేమాలతోపాటు వారి కుటుంబాల గురించి ఆలోచించిన దాఖలాలు ఎక్కడ లేవన్నారు. కార్యకర్తలకి ప్రాణహాని, యాక్సిడెంట్‌గా హాస్పిటల్లో వైద్యం నిమిత్తం చేరిన వాళ్ళ కుటుంబాలకి అండగా ప్రాణహాని కలిగితే ఐదు లక్షలు, హాస్పటల్ నిమిత్తం 50వేల రూపాయలు వరకు అందించే విధంగా ఆ కుటుంబాలకి జనసేన పార్టీ సాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే కార్యకర్తల క్షేమం కోరుతూ పార్టీ నాయకత్వం క్రియాశీలక సభ్యత్వాన్ని వెలుగులోకి తీసుకురావడం జరిగిందని ఆయన తెలియజేశారు. నాలుగో విడత ఈ నెల 18వ నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలోని పవన్ కళ్యాణ్ గారి అభిమానులు జనసైనికులు జనసేన నాయకులు వీర మహిళలు ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొని పార్టీలో భాగస్వాములు అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని 50 మంది క్రియాశీలక సభ్యత్వాలు చేసే ఏజెంట్లను సెలెక్ట్ చేసి పార్టీ అధిష్ఠానానికి పంపిస్తామన్నారు. 50మంది ద్వారా ఐదు మండలాల్లో కూడా క్రియాశీలక సభ్యత్వాలను చేయించడం జరుగుతుందని సమన్వయకర్త బొబ్బేపల్లి తెలిపారు. జనసేన పార్టీ ఆరు లక్షల 70వేల మంది క్రియాశీలక సభ్యులుగా పార్టీలో భాగస్వామ్యం అవడం జరిగిందన్నారు. లక్ష కుటుంబాలకి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వంలో భాగంగా ప్రాణహాని కలిగిన వాళ్ళని ఆదుకున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, మస్తాన్, కిషోర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## రిపోర్టర్‌ను శాలువాతో సత్కరించిన ముస్లిం పెద్దలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల దర్గా వద్ద ముస్లిం మత పెద్దలు రిపోర్టర్‌ను సాలువతో సత్కరించారు. మొహరం మహోత్సవాలలో కార్యక్రమం నిర్వహణకు తన వంతు సహకారం అందించిన అంతిమ తీర్పు రిపోర్టర్ ను సాలువతో ఘనంగా సత్కరించారు. పీర్ల ఊరేగింపు సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతీకగా ఉంటూ మహోత్సవ కార్యక్రమానికి తన వంతు సహకారంతోపాటు తోడ్పాటు అందించిన కృష్ణకు మత పెద్దలు ధన్యవాదాలు తెలిపారు.



**సౌత్ మోపూర్‌లో కీ.శే చెవిరెడ్డి దయాకర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న**

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ జె.సి.ఎస్ కో-ఆర్డినేటర్ శ్రీ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి తండ్రి చెవిరెడ్డి దయాకర్ రెడ్డి స్వర్గస్తులయ్యారు. వారి అంతిమ యాత్ర వారి స్వగ్రామం సౌత్ మోపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎన్.డి.సి. సి.బి చైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, గ్రామ నాయకులు బండ్ల రాజేంద్రప్రసాద్, షైక్ కరీమ్ భాష, డి.మురళి, ఏ.వెంకటేష్, గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.



## కాలనీవాసులకు చెట్టే షెల్టర్



అంబేద్కర్‌నగర్ వద్ద బస్‌షెల్టరుగా ఉన్న చెట్టు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం సువ్వరపాడు మజరా అంబేద్కర్‌నగర్ వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలన్న వారి అభ్యర్థన కంఠశోషగానే ఉందని వాపోతున్నారు. కాలనీ బస్టాండు వద్ద ఒక రచ్చబండ ఉండగా మధ్యలో ఉన్న ఒక చెట్టే బస్‌షెల్టరుగా వినియోగించుకుంటున్నారు. ఎండల్లో సరే కానీ వర్షాకాలం ఈచెట్టు క్రింద తడిసిముద్దవుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్ళనుండి తమ బస్టాండు వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోయిందని వారు చెబుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులైనా తమ అసౌకర్యం, అవస్థ గుర్తించి ఒక బస్‌షెల్టరు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# అశ్వనీపురంలో ముగిసిన మొహరం ఉత్సవాలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని అశ్వనీపురంలో మొహరం వేడుకలు బుధవారంతో ముగిశాయి. సువ్వరపాడు మజరా గ్రామమైన అశ్వనీపురంలో ముస్లింలు అధికంగా ఉండగా వారు ప్రతిఏటా క్రమం తప్పకుండా ఈపండుగను అత్యంత కోలాహలంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహిస్తుంటారు. 4రోజుల పాటు అత్యంత కోలాహలంగా మొహరం వేడుకలను నిర్వహించి చివరిరోజైన బుధవారం పీర్లను స్నానానికి తరలించి ఉత్సవాలను ముగించారు. ఉపాధికోసం వివిధ రాష్ట్రాలకు వెళ్ళిన వారంతా ఈపండుగకు క్రమం తప్పకుండా విచ్చేస్తుండడం ఆనవాయితీగా ఉంటుంది. పీర్లపండుగగా పిలువబడే మొహరం వేడుకలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. సోమవారం చిన్న షరగత్ కార్యక్రమం నిర్వహించి పీర్లతో ఉత్సవం నిర్వహించారు. మంగళవారం ప్రత్యేక నమాజు అనంతరం పీర్లను ఎత్తుకొని ఉత్సవం నిర్వహించారు. కొన్ని పీర్లను ఎద్దులబండిపై ఉంచి భాజాభజంత్రీలు, తీన్‌మార్‌డ్రమ్స్, బాణాసంచాలతో కోలాహలంగా ఉత్సవం నిర్వహించారు. పెద్ద షరగత్ కార్యక్రమంలో భాగంగా చావడిలో పీర్లకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడంతోపాటు పీర్లను ఎత్తుకొని ఒకపీరును గుమ్మటంలో ఉంచి గ్రామంలో ఉత్సవం నిర్వహించారు. రాత్రి పెద్ద ఎత్తున మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిటర్వహించి రాత్రి భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈపండుగ సందర్భంగా చావడిని పరిసరాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. బుధవారం పీర్లను స్నానానికి తరలించే కార్యక్రమంలో భక్తులు అధికంగా పాల్గొన్నారు. ఉత్సవాల ముగింపులో భాగంగా అగ్నిగుండాన్ని పూడ్చివేశారు. ఈసందర్భంగా మాకూబ్ అనే భక్తుడు స్వయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉత్సవాలను షేక్ ఖాజావలి, ఖాజారసూల్, షేక్ మస్తాన్‌వలీ. యాకూబ్, షేక్ నూరుద్దీన్, ఖాదర్‌మస్తాన్, షేక్ మస్తాన్, తదితరులు ప్రత్యేక శ్రద్ధతో కీలకంగా వ్యవహరించారు. ఆత్మకూరు రూరల్ మండల ఏఈఈ వంగల్లు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొండ్రెడ్డి రమణారెడ్డి, వీరపురెడ్డి సుదర్శన్‌రెడ్డి, యనేమదల పుల్లయ్య నాయుడు తదితరులు ఉత్సవాల్లో పాల్గొని పర్యవేక్షించారు. యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరుల ప్రాణత్యాగానికి ప్రతీకగా ప్రతిఏటా మొహరం నెలలో 5వరోజునుండి పీర్లపండుగను నిర్వహిస్తుంటామని వారు తెలిపారు. తమ గ్రామంలో హిందూముస్లింలందరం భాయీభాయీగా ఐక్యతతో ఈ పండుగను జరుపుకుంటుంటామన్నారు. సహకరించినవారందరికీ ఉత్సవ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 100సంవత్సరాలకు పూర్వం ఇరాన్, ఇరాక్‌లో కర్బల మైదానంలో దాయాదుల మధ్య జరిగిన యుద్ధంలో ఇమామ్ హసన్ హుసేన్ అనే ముస్లిం ప్రముఖుడు, ఇంకా పలువురు వీరమరణం పొందారన్నారు. వారి ఆత్మత్యాగాలకు చిహ్నంగా వారు మరణించిన నెలలో పీర్లపండుగను జరుకుంటుంటామన్నారు. పీర్లపండుగను అత్యంత వైభవంగా కోలాహలంగా నిర్వహిస్తుంటామని, ప్రత్యేక ప్రార్ధనలు, అగ్నిగుండప్రవేశాలు, అన్నదాన కార్యక్రమాలతో సందడి సందడిగా ఈపండుగను నిర్వహిస్తుంటామని వారు పేర్కొన్నారు. ఉత్సవాల్లో గ్రామానికి చెందిన ముస్లింలు, హిందువులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిసేద్యపు ఉత్పత్తులు శ్రేష్టమైన పౌష్టికాహారం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతిసేద్యంతో లభించే ఉత్పత్తులు అత్యంత శ్రేష్టమైన ఆరోగ్యకరమైన పౌష్టికాహారంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం కరటంపాడులో బి.సురేఖప్రసాద్‌లు ప్రకృతిసేద్యంతో సాగుచేస్తున్న కూరగాయల, ఆకు కూరల, గడ్డజాతి, పండ్ల తోటను వారు పరిశీలించారు. సిబ్బంది ప్రోత్సాహంతోనే సురేఖాప్రసాద్ ఈ విధంగా సాగుచేశారు. కాగా ఈపొలంలో సాగులోఉన్న పైరుకు చీడపీడల బెడద ఉందని గుర్తించారు. నివారణకోసం లింగాకర్షణ బుట్టలు, పశువులపేడ, మూత్రం, ఇంగువల ద్రావణాన్ని (జీవామృతం) పైరు ఎదుగుదలకు వారు అక్కడే స్వయంగా తయారు చేశారు. ఈ న్యూట్రిగార్డెన్‌లో పండే కూరగాయలు, ఆకుకూరలు, గడ్డకూరలు,తీగజాతి కూరలు, పండ్లు అంగన్‌వాడీ చిన్నారులకు, గర్భవతులకు మంచి పౌష్టికాహారంగా ఉంటుందని, ప్రజలందరికీ ఆరోగ్యవంతమైనవిగా ఉంటాయని వారు పేర్కొన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా ప్రకృతిసేద్యవిధానంతో పండిరచే పంటల ఉత్పత్తులు అత్యంత శ్రేయస్కరమని, దిగుబడులు కూడా అధికంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. రైతులు ప్రకృతిసేద్యంను అలవాటు చేసుకోవాలని, తద్వారా ప్రయోజనం పొందాలని వారు కోరారు. ఈవిధానం లాభదాయకమని వారు వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి సేద్య విభాగం ఎం.టి ఎం.సుబ్బమ్మ, పిఆర్‌పి నాగరాజు, ఐబిఐసిఆర్ పి.మాధురి, ఐసిఆర్‌పి పుట్టుబోయిన సుబ్బరాయుడు తదితరులు పాల్గన్నారు.

# తన స్వార్థం కోసం రాజకీయం చేస్తున్న వ్యక్తికి బుద్ధి చెప్పండి

- పేదలకు స్థలాలు ఇస్తుంటే ఓర్వలేక అవాస్తవాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు
- గ్రామ అభివృద్ధిని అడుగడుగున అడ్డుకుంటున్నారు
- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన స్థానిక దళితులు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ కోడూరుపాడు గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తుంటే దానిని ఓర్వలేక దళితవాడలో ఓ వ్యక్తి తన వ్యక్తిగత స్వార్థం కోసం అవాస్తవ ప్రచారం చేస్తూ జిల్లా కలెక్టర్ కు దీనిపై తప్పుడు ఫిర్యాదు చేశారని కోడూరుపాడు కు చెందిన పలువురు దళిత నేతలు పేర్కొన్నారు. ఈ వ్యక్తి వల్ల కోడూరు పాడు గ్రామ అభివృద్ధి ఆగిపోతుందని తమకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నాడని వారు గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గ్రామస్తుడు సతీష్ మాట్లాడుతూ.. కోడూరుపాడు, నారాయణ రెడ్డి పేటలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న లక్ష్యంతో కోడూరు కమలాకర్ రెడ్డి పని చేస్తుంటే ఆయనపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ ఈ వ్యక్తి తన స్వార్థం కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ఎవరికి సహాయం కావాలన్నా కమలాకర్ రెడ్డి తమకు ఎప్పుడు అండగా ఉంటున్నాడని కానీ దళితవాడలో తిష్ట వేసిన వ్యక్తి మాత్రం అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్నారన్నారు. ఇలాంటి వ్యక్తికి బుద్ధి చెప్పాలని కోరారు. ఆయన తాతకు పెన్నా పోరంబోకులో 6ఎకరాల భూమి ఉన్నట్లు చెబుతున్నాడని అలాగైతే గ్రామంలో ఉన్న 500 మంది గ్రామస్తులకు ఎన్ని ఎకరాలు ఉండాలని వారు ప్రశ్నించారు. మట్టి ఇసుక లారీలను ఆపి డబ్బులు దండుకుంటూ కార్లలో తిరుగుతున్న ఈ దళిత వ్యక్తిని నమ్మవద్దని వారు హితోపలికారు. క్షుద్ర పూజలతో గ్రామానికి కళంకం తీసుకుని వచ్చారని దీనిపై విచారణ జరపాలన్నారు. అనంతరం ప్రసాద్ అనే స్థానిక గ్రామస్తుడు మాట్లాడుతూ.. తమ గ్రామం మొత్తం కోడూరు కమలాకర్ రెడ్డికి అండగా ఉంటున్నామని ఏ కష్టం వచ్చినా ఆయన ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేత సుకుమార్ ఆములూరు సుమంత్ పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొహరం పండగ వేడుకల్లో : గుణకుల కిషోర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మొహరం పండుగ వేడుకలు సందర్భంగా బుచ్చి కాశీ పాలెం పీర్ల చావడి వద్ద జరిగిన వేడుకలలో జనసేన నాయకులు గునుకుల కిషోర్ పాల్గొన్నారు కుల మతాలకతీతంగా నమ్మి తమ కోరికలు తీర్చాలంటూ అగ్నిగుండం దొరికే తొక్కే విశేష్టత ఉన్న ఈ పీర్ల పండక్కి ఘన చరిత్ర ఉంది మెహర్రం పండుగ అంటే ఇక్కడ ఉండే పెద్దావిడ దీవెనలు, ప్రతి సంవత్సరం కులమతాలకు అతీతంగా జరిగే వేడుకలు నిద్రమేల్కొని తెల్లవారుజామున జరిగే అగ్నిగుండం కుటుఅంబ సభ్యులతో సంబరపడే చిన్ననాటి రోజులు గుర్తొస్తుంటాయి పురాతన ఆచారాలను యధావిధిగా పాటిస్తున్న ముస్లిం యువతకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు కోవూరు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు ఘన చరిత్ర కలిగిన ఈ పీర్ల చావిడి అభివృద్ధికి కదిలి రావాలని పిలుపునిచ్చారుతెలిపారు మా బిడ్డలకు మంచి జరగాలంటూ తల్లిదండ్రులు కూడా వారి పేరు మీద ఎక్కడ పీర్లు ఉంచడం గుర్తు చేసుకుంటూ ప్రజలందరికీ మోహరం శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కురుగొండ్ల జన్మదిన వేడుకలు



**కలువాయ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కురుగొండ్ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్ రెడ్డి, చల్లా బుజ్జి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ జగదల్ నాయుడు, టిడిపి నాయకులు చల్లా రఘురాం రెడ్డి, తెలుగు అధ్యక్షులు చల్ల విజయ భాస్కర్ రెడ్డి, యువత నాయకులు చల్లా శివారెడ్డి, తెలుగురాపురం నాయకులు బి.నారాయణ రెడ్డి, తోపుకుంట నాయకులు హరిబాబు నాయుడు, గిరి నాయుడు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో చోరీ..

- నగదు, బంగాహారం అపహరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని అగ్రహారంవీధిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకొంది. వివరాల మేరకు.. ఇంటికి తాళం వేసి యజమాని మహమ్మద్ రియాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం మండలంలోని దాసరిపల్లి గ్రామంలో జరుగుతున్న మొహరం వేడుకలకు వెళ్లాడు. తిరిగి బుధవారం సాయంత్రం ఇంటికి వచ్చారు. ఇంటి ప్రధాన ద్వారానికి వేసి ఉన్న తాళం ధ్వంసం చేసినట్లు గుర్తించారు. తాళం తీసి ఇంట్లోకి వెళ్లగా ఇంటి వెను క ఒక వైపు ఉన్న తలుపులు తీసి ఉండడాన్ని గమనించారు. వెంటనే బీరువాను పరిశీలించగా లాకర్లో ఉన్న రూ.20 వేల, ఒక జత బంగారం కమ్మలు, ఉంగరం చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**వరుస చోరీలతో బెంబేలు :** ఉదయగిరి పట్టణంలో గత కొన్ని రోజులుగా వరుస చోరీలు జరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల బాలాజీనగర్, బీసీ కాలనీల్లో తాళం వేసి ఉన్న నివాసాల్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి నగదు. బంగారం చోరీ చేశారు. తాజాగా అగ్రహారంవీధిలో తాళం వేసి ఉన్న ఇంట్లోనే చోరీ జరగడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ కోళ్లవీధి, మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామాలతోపాటు వ్యాపార సముదాయాల్లో సైతం చోరీలు జరిగాయి. స్థానికుల సహాయ సహకారాలతో పట్టణంలో ఇతర ప్రాంతాలకు చెందిన వారు పగలు రెక్కీ నిర్వహించి తాళం వేసి ఉన్న నివాసాలను ఎంపిక చేసుకొని రాత్రులు చోరీలకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు రాత్రివేళల్లో గస్తీ ముమ్మరం చేసి చోరీల నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## భక్తులతో పోటెత్తిన మైపాడు బీచ్



**కోవూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బారాషాహీద్ దర్గా వస్తున్న భక్తులు సముద్ర స్థానం నిమిత్తం మైపాడు బీచ్‌కు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఈ నేపథ్యంలో కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భక్తులకు ఎటువంటి అంతరాయం ఆటంకాలు జరగకుండా తగిన విధంగా ఏర్పాట్లు చేయించారు. ఇందులో భాగంగా సముద్రంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను దువ్వూరు కళ్యాణ్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయించారు. అలాగే వచ్చిన భక్తులకు త్రాగునీరు, పోలీస్ బందోబస్తు తగిన విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీడీవో సాయి లహరి మాట్లాడుతూ.. కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు సముద్ర స్థానానికి వస్తున్న ముస్లిం సోదరులకు, సోదరీమణులకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయించామని తెలియజేశారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాను





**కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

**బోగోలు, మేజర్‌న్యూస్ :** మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతానని, మత్స్యకారుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తానని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ కొత్త బంగారు పాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలో టీడీపీ జెండా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మొదటి సారిగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున బాణా సంచా పేలుస్తూ, పూల వర్షం కురిపించారు. అనంతరం ర్యాలీగా గ్రామంలోకి వస్తున్న ఆయనకు మత్స్యకారులు సాదర స్వాగతం పలికారు. అడుగడుగునా జననీరాజనాలు అందుకున్నారు. స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా మత్స్యకారులకు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లోనే ఉపాధి లభిస్తుందని అన్నారు. మత్స్యకారులకు బోట్లు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

మత్స్య కారులకు రావలసిన అన్ని సబ్సిడీ వస్తువులు కూటమి ప్రభుత్వంలో లభిస్తాయని తెలిపారు. ఏ కష్టం వచ్చిన అండగా ఉండి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్, కావలి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ఆప్కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, జిల్లా రైతు కార్యదర్శి కోట వెంకారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు వాయిల శ్రీను, బడుగు వెంకయ్య, కొత్తబంగారుపాలెం టీడీపీ నాయకులు బాలకృష్ణ, మత్స్యకారులు కుర్రు కొండయ్య, ప్రార్ధన రావు, సోమిశెట్టి, వెంకటేశ్వర్లు, జువ్వలదిన్నె నాయకులు కొండల్ రావు, గుణిమిని రవి, ఎస్వీ పాలెం నాయకులు అన్నంగి ఆదిశేషయ్య, పెయ్యల శీనయ్య, గ్రామ కాపులు, మత్స్యకారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొట్టెల పండుగలో..

# భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

**కమాండ్ కంట్రోల్ రూమును పరిశీలించిన ఎస్పీ కృష్ణ కాంత్**

**తప్పిపోయిన 92 మంది పిల్లలను తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు**



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** బారా షాహిద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ తెలిపారు. బుధవారం రొట్టెల పండుగ మొదటి రోజు సందర్భంగా ఆయన పరిస్థితులను ఆరా తీశారు. బారాషాహీద్ దర్గా నందు ఏర్పాటు చేసిన తాత్కాలిక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను, దర్గా చుట్టుపక్కల ప్రదేశాలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మహిళా భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక మహిళ కానిస్టేబుల్స్ తో బందోబస్త్ ఏర్పాటు చేసామన్నారు. రద్దీలో మహిళలకు ఇబ్బంది లేకుండా ఆకతాయిలపై ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. అదేవిధంగా తప్పిపోయిన 92 మంది చిన్నారులను తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగింది అన్నారు. 7 సిటిజెడ్ కెమెరాలతో కలిపి మొత్తం 54 సీసీ కెమెరాలు, 2 డ్రోన్ కెమెరాలు, 4 రిపీటర్స్, 5 స్టాటిక్ సెట్స్, 200 మాన్ పాక్ సెట్‌లతో పటిష్టంగా కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న ఒక బ్యాగ్‌ను పోలీసులు అందజేశారు. మొదటి రోజు సుమారు 800 యాత్రికుల వాహనాలను ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా పార్కింగ్ చేకున్నట్లు వెల్లడించారు. లైఫ్ జాకెట్‌లు వేసుకుంటేనే బోట్ షికార్‌కు అనుమతి ఇస్తున్నామన్నారు. కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసిన సీసీ కెమెరాలు, వాటి పనితీరుపై ఆరా తీశారు. ఎక్కడెక్కడ భక్తులు గుమికూడుతున్నారు. ఎలాంటి చర్యలు తీసుకోవాలి వంటి పలు విషయాలపై చర్చించారు. దర్గా లోపల ఉన్న క్యూ లైను వీలైనంత త్వరగా వెళ్ళేలా చూడాలని ఆదేశించారు. దర్గాలోనికి ప్రవేశం, నిష్క్రమ ప్రదేశాలలో బారికేడింగ్, ఘాట్ లో రొట్టెల మార్పిడి ప్రదేశాలను స్వయంగా వెళ్ళి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్వర్ణాల చెరువు వద్ద మునిగే భక్తులు ప్రత్యేకంగా పిల్లలు లోతుకు వెళ్ళకుండా చూడాలన్నారు. సిసిఎస్ పోలీసులు దొంగతనాలు, నేరాలను అరికట్టే క్రమంలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భనలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, నివాస రావు, డీఎస్పీలు శ్రీనివాస రెడ్డి, శ్రీనివాస రావు, రామకృష్ణ ఆచారి పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం గ్రామానికి చెందిన సూరిపోగు గురవయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందడంతో వారికి కుటుంబ సభ్యులకు జీఎంకే ట్రస్టు చైర్మన్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి, ఐటీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డిబత్తిన సాయిలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఒక్కొక్కరు రూ.5 వేల చొప్పున తమ ప్రతినిధులచే కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బీ.వెంటేశ్వర్లు, షేక్ ఇమ్రాన్, భాస్కర్, నవీన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అకస్మిక తనిఖీ చేసిన డియంహెచ్ఓ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ప్రభావతి బుధవారం అకస్మి కంగా తనిఖీ చేశారు. వైద్యుల హాజరు సిబ్బంది పనితీరును పరిశీలిం చారు. రోగులకు అందుతున్న సేవలు, మందుల స్టాకు, వ్యాక్సిన్ స్టాక్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సచివాలయ స్థాయిలో మాతా శిశు సంరక్షణ సేవలు, గర్భవతులకు, బాలింతలకు అందుతున్న సేవలు ఆరోగ్య కార్యక్రమంలో వెనక బడకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా స్థాయిలో మంచిగ్రేడ్‌లో ఉంచాలని, గ్రామాలలో అంటువ్యాధులు ప్రభలకుండా, మాతృశిశు మరణాలు సంభవించకుండా ఏయన్‌యంలు, యంయల్‌హెచ్‌పిలు అంకితభావంతో పనిచేయాలని, సూపర్ వైజర్స్, సిబ్బంది ప్రతిరోజు ఏయన్‌యం, యంయల్‌హెచ్‌పిల పనితీరును పరివేక్షించాలన్నారు. మందుల స్టాక్ గది, కాన్పుల గది, రక్తపరీక్షల ల్యాబోరేటరీని, వ్యాక్సినేషన్ గదిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గల పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. ఆరోగ్య కేంద్రం పరిధి లో పాడుబడ్డ భవనాలను తొలగించడానికి వచ్చిన ప్రపోజల్స్‌ను పరిశీలిస్థామన్నారు. ప్రవేటు వాహనాలను ఆసుపత్రి ఆవరణలో ఉంచకూడదని హెచ్చరించారు.

## ఘనంగా ఏకలవ్యని జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏకలవ్యని జయంతి వేడుకలు శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఏకలవ్యని జయంతి తోలి ఏకాదశి సందర్భంగా ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. సదరు కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసా సుబ్రమని రామయ్య, దాసా డిస్ట్రిక్ట్ ప్రసిడెంట్ తిరుపతి, అనగాని కృషయ్య గౌరవ అధ్యక్షురాలు తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండల ప్రసిడెంట్ దాస వెంకటయ్య, పొన్నయ్య, శ్రీనివాసులు, కుంబా విజయ్, కట్టా నాగయ్య, గోపాలకృష్ణ, దాస చాలపతి, కుంబ జగదీష్, దాస మునసామి, దాస శ్రీనివాసులు, దాస నాగయ్య, దాస కాటయ్య, శివా, దాస చిన్న రత్నయ్య, దాస చంగాల్రాయులు, కట్టా కమలమ్మ శ్రీకాళహస్తి మండలం అధ్యక్షురాలు రెడ్డి, అక్కుర్తి కాలనీ వాసులు అందరూ సదరు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రోడ్డు పైనే మురగునీరు-పట్టించుకోని పంచాయతీ అధికారులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్ :** మండలం లోని చారాల గ్రామపంచాయతీ యస్సి కాలనీ నందు గత కొద్దిరోజులు గా రోడ్డు పైనే మురుగునీరు ప్రవహిస్తుంది.వార్డు మెంబర్ ఎక్కడుందో తెలియదు.అదే దారిన తిరుగుతున్న సర్పంచ్ పట్టించుకున్న దాఖలా లేదు.ఈ విధముగా ఉంటే ప్రజారోగ్యం ఎలా ఉంటుందో ఊహించండి.మురికి నీరు ఎందుకు రోడ్డు పైకి వదులు తున్నారని అడిగితే మీ ఇంటి ముందుకు వస్తున్నాయా? అంటూ గొడవలు చేస్తున్నారు.కావున సంబందిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని కాపాడిన వాకాడు పోలీస్‌లు

**వాకాడు, మేజర్‌న్యూస్ :** వాకాడు మండలం దుగరాజపట్నంలోని శ్రీనివాసులు అనే మతిస్థిమితం లేని వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయగా స్థానిక ప్రజలు వాకాడు ఎస్సై పవన్ కుమార్‌కు సమాచారం అందించారు వెంటనే ఈ సురేష్ పోలీస్ కానిస్టేబుల్ దుకరాజపట్నం సంఘటన స్థలానికి కానిస్టేబుల్ పంపడం జరిగింది. మతిస్థిమితం లేని శ్రీనివాసులు సురేష్ కానిస్టేబుల్ చాకచక్యంగా అతనితో మాట్లాడి ట్యాంక్ పైనుంచి కిందకు దింపి వారి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు ఇకనైనా ఆయనను జాగ్రత్తగా చూసుకోవాలని కానిస్టేబుల్ సురేష్ వారిని కోరారు.

# ఫోర్జరీ కుంభకోణంపై విచారణలో జాప్యం ఎందుకు?

- మంత్రి, ఎమ్మెల్యే అధికారులను ఆదేశించండి
- సామాజిక కార్యకర్త న్యాయవాది కాని మురళి రెడ్డి



నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ : ఫిర్యాదు చేసి ఒకటిన్నర నెల గడిచినా ఫోర్జరీ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం దురదృష్టకర మని న్యాయవాది కాకు మురళి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక నెల్లూరు ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య పౌరులు ఫిర్యాదుచేస్తేనే ఎఫ్ఐఆర్‌ను నమోదుచేసే ఈ రోజుల్లో, సాక్షాత్తు ఒక న్యాయ వాది ఫిర్యాదుపై నెల్లూరు నగర కమీషనర్ ప్రాథ మిక విచారణ జరిపి, చర్యలు తీసుకోమని జిల్లా ఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఈ రోజుకి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం దేనికి సంకేతమని అయన ప్రశ్నించారు. 164 సీట్ల విజయంతో ఏర్పడిన ప్రజాప్రభుత్వంలో అవినీతి కుంభకోణాలపైన అలసత్వం వహించడం సరి కాదని, ఈ అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయిన అధికారులను విచారించి, ఈ కుంభకోణంలో భాగస్వామ్యులైన ఆనాటి అధికార పార్టీ నాయకులు మరియు కొందరు కార్పోరేటర్ల పాత్రఏమిటో నిగ్గుతేల్చాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని ఆయన అన్నారు. మునిసిపల్ శాఖ మంత్రిగా ఉన్న నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టిలో ఈ సమస్య ఉందని భావిస్తున్నానని, ఒకవేళ ఇప్పటివరకు ఈ సమస్య మీ దృష్టిలో లేకపోతే ఈ మీడియా సమావేశం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని, ఇకనైనా సరే విచారణ వేగవంతం చేసి, చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న వ్యక్తులకు పెద్దల అండదండలు ఉన్నాయనే భావన ప్రజలలో కలిగే అవకాశం ఉందని, అటువంటి వాటికి ఆస్కారం ఇవ్వకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదుచేసేలా పోలీస్ వారిని ఆదేశించాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వంపై సంపూర్ణ విస్వాసం ఉందని కాబట్టే వారి దృష్టికి ఈ విషయం వెళ్లాలనే ఉద్దేశంతో ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశానని ఆయన తెలియజేశారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు బుధవారం సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ మెంబర్, న్యాయవాది ఇసుకల సాయిప్రసాద్ నిర్వహించారు. అనంతరం న్యాయవాది సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ, తలకు గాయాలు వంటి వాటి నుంచి రక్షించుకోవచ్చు అని, అలాగే సుఖవంతమైన ప్రయాణాన్ని చేయవచ్చునని, అలాగే బైక్ మీద వెళ్లే వాహన చదువులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనియెడల సంబంధిత అధికారులు జరిమానాలు విధిస్తారని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రవాణా శాఖ నియమించిన నిబంధనల ప్రకారమే డ్రైవింగ్ చేయాలని నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టం తన పని తను చేసుకోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసులు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి.రవి ప్రకాష్, లోక్ అదాలత్ మెంబర్ కొండారెడ్డి, న్యాయవాది కే.చంద్రశేఖర్‌రెడ్డి డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్ డివిజన్ మండల నాయకులతో

# జనసేన పార్టీ కోర్ కమిటీ సమావేశం



నెల్లూరు, మేజర్‌న్యూస్ : గోమతి నగర్ నెల్లూరులో ఏర్పాటు చేసిన నెల్లూరు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలతో జాతీయ మీడియా ప్రతినిధి, జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో ఏర్పడిన కోర్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్‌కు సంబంధించిన 26 డివిజన్, నెల్లూరు రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో జిల్లా కేంద్రంగా ప్రతి పల్లెలోనూ, డివిజన్లలో జనసేన చేపట్టనున్న క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేయాలని జిల్లా కార్యాలయం నందు ఎల్లవేళలా జనసేన నాయకులు కొణిదెల నాగబాబు ప్రియమిత్రుడు జమీర్ కార్యాలయం ఇన్‌చార్జ్‌గా అందుబాటులో ఉంటారని ఎవరైనా ఎప్పుడైనా ఇక్కడికి వచ్చి సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యాలయం ఇన్‌చార్జ్ జమీర్, కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి, రవి, నాగరత్నం యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, కాకు మురళీ రెడ్డి, చదలవాడ రాజేష్, శ్రీరామ్, రాము, సిటీ డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు సిద్ధూ కుమారుడి బారసాలలో ఎమ్మెల్యే కావ్య దంపతులు



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణం పేద ప్రజలకు అన్నదాతగా పిలువబడుతున్న, జనసేన పవన్ కళ్యాణ్ అభిమాని అయిన సిద్ధు జనసేన ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రారంభించి పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కావలి పట్టణంలో ప్రజలకు సుపరిచితుడైన స్థానిక పుల్లారెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న సిద్ధు కుమారుడి బారసాల కార్యక్రమంలో బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య దంపతులు హాజరయ్యారు. ప్రేమపూర్వకంగా ఆప్యాయతతో వారి కుమారుడ్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కండ్లగుంట మధుబాబు, రాజకుమార్ చౌదరి, పొట్లూరు శ్రీనివాసులు, ఆవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై ఎమ్మెల్యేకి సీపీఎం నాయకులు వినతి



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణం సిపిఎం పార్టీ నాయకులు బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్య దర్శి పసుపులేటి మాట్లాడుతూ.. ప్రజా సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ముఖ్యంగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇప్పించాలని టిడ్కో గృహాల అన్నిటిని లబ్ధిదా రులకు ఇప్పించి అక్కడ ఉన్న సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేయాలని కావేరి కుంట దగ్గర నివాసముంటున్న కుటుంబాల ప్రమాద స్థితిలో ఉన్నాయని, అక్కడ కొత్తగా వారికి గృహాలు నిర్మించి గిరిజనులకు ఇవ్వాలని, అలాగే పట్టణం లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు డ్రైనేజీలు నిర్మాణా లు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అండర్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని యంగయ్య గారి పాలెంకు తాగునీరు అందించాలని చుట్టు పక్కల ప్రాంతాలలో ఆక్రమలుకు గురైన ప్రభుత్వ భూములను భూములను గుంతలను పంట కాలు వలు ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకుని తట్టు చర్యలు చేపట్టాలని మందాటి చెరువు చుట్టూ ఫంచింగ్ ఏర్పాటు చేసి ఆక్రమాలు గురి కాకుం డా చూడాలని తెలిపారు. జగనన్న ఇళ్లపై ఉన్నతా ధికారులు చేత విచారణ జరిపించి అక్కడ జరి గిన అవకతకలపై బాధితులపై చర్యలు తీసు కోవాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులను పెంచాలని డ్రైనేజీ కార్మికులను అవుట్సోర్సింగ్లోకి చేర్చేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యలను తీసుకుపోవడం జరిగిందని తెలి పారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను పరిష్కా రానికి దశలవారీగా కృషి చేస్తానని పరిష్కారంలో మీ సహాయం కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.కృష్ణయ్య, కే.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అర్ధరాత్రి వరుస చోరీలు



వరికుంటపాడు, మేజర్‌న్యూస్ : మండల మండల కేంద్రమైన వరికుంటపాడు గ్రామపంచాయతీలో నాగర్వమ్మ ఆలయంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి వరుసగా గుర్తు తెలియని దుండగులు చొరబడి నాగర్వమ్మ ఆలయంలోని హుండీ నగదు,పలు ఇళ్లలో నగదు, ఒక బైకు, చోరీ చేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ మాలకొండయ్య స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పలు ఇళ్లలో నగదు, ఒక బైకు, ఆలయాల్లో చోరీకి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.